# 10వ పఠనము

## సాక్షమిచ్చుట

## క్రియలలో శిష్యులు

### నిన్ను ఎవరైతే రక్షించితిరో వానిని గూర్చి ఇతరులకు చెప్పుము :

మనము క్రైస్తవులము గనుక యేసును గూర్చి చెప్పుట, ఇతరులుకూడా ఎట్లు తిరిగి జన్మించగలర్గో సంతోషించగలరో చెప్పవలెను. ఇదే సాక్ష్యమిచ్చుట.

యేసుచెప్పెను.

> "పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్ళి సమస్తజనులను శిష్యులనుగా చేయుడి". (మత్తయి 28:18,19)

ఒకవేళ నీవు ప్రక్కనున్న నదిలో మునిగిపోయి, ఈదలేని సమయము, నేను ఈదుతిని, బయటకు తీసుకొనివచ్చి నీ జీవితమును రక్షించితిని, బహుష నీవు అనుకోవచ్చు, నేను చాలా గొప్పవ్యక్తిని. నీవు నీ స్నేహితులు ఆ విధముగా ఉండవలెనని చేసుకొందువు, అటువంటి వారిని నాకు పరిచయం మానవద్దు.త ఈ శారీరక మరణము కంటే భయంకరమైన మరణము నుండి ఆయన నిన్ను రక్షించెను. నరకము దేవుని వద్ద నుండి వేరుచేయకుండా, నిన్ను దేవుడు రక్షించియున్నాడు. ఇతర ప్రజల కొరకు నీవు వెళ్ళవలెను; మరియు దేవుడు ఏమి చేసియున్నాడో చెప్పుము. మన స్నేహితులు, సహ పనివారు మరియు కుటుంబము అంతయు యేసు నందు వారిని ఉన్నదో తెలుసుకొన వచ్చును.

యేసు చెప్పెను.

"మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వ సృష్టికి సువార్తను ప్రకటించుడి (మార్కు 16:15) యేసు నీకు ఏమి చేసి యున్నాడో ఎవరో నీగూర్చి యేసును గూర్చి చెప్పేవుంటారు. ఆయనను నీ యొద్ధనే ఉంచుకొనక, ఇతరులతో ఆయనను పంచుకొనుడి.

## నేను ఏమిచెప్పవలెను?

యేసుచే నీవు జీవితమును మార్చివేసి యున్నాడు. ఈ మాటలను అర్ధమగు భాషలో ఇతరులకు చెప్పగలవా? దీనినే నీకు సాక్ష్యమిచ్చుట, అని అర్ధము. అంతేకాక నీవు నమ్ముచున్న దానిని ఇతరులకు వివరించుము. దీనిలో రెండువ భాగము చదువునపడు అర్ధమగున. అయితే కొన్ని బైబిలు వచనములు ఇక్కడ చదువుట చాలామంచిది. ఈ క్రిందనున్న ఒకదాని తరువాత ఒకటి మార్గములను యేసును గూర్చి ఈ విధముగా ఉన్నది.

| | |
|---|---|
| యేసు నందున్న దేవుని ప్రేమ మరియు రక్షణ పథకమ | యోహాను 3:16 |
| మానవుని పాపత్వము | రోమా 3:23 |
| పాపమునకై శిక్ష | రోమా 6:23 |
| పాపము నుండి తిరుగుట (మారుమనస్సు) | అపో 3:19 |
| యేసు జవాబు ఇచ్చును. | యెహాను 14:6 |
| క్రీస్తును అంగీకరించుట | రోమా 10:9,10 |
| రక్షణ నిశ్చయత | యోహాను 5:24 |
| | 1 యోహాను 5:11,12 |

(ఇక్కడ ఒక స్నేహితునితో ఏ విధముగా క్రైస్తవుడు అగుటకు నీవేమి చేయుదువో అడుగవలెను (రివ్యూ జరుగవలెను.)

మొదటి బైబిలు వచనము, బైబిలు ఆరంభములో వ్రాయుట సహాయపడును. అటు తరువాత లేఖన భాగము ఆ పేజీ చివరలో వ్రాయబడవచ్చును. అపుడు నీకు అభివృద్ధి చేయబడవచ్చును. ఏది ఏమైనప్పటికి, ఏదో ఒక లేఖన విభాగములు కంఠస్థము చేయుటమో, లేక నీ స్వంత వచనములు కంఠస్థము చేసుకొనవచ్చును.

పేతురు ఇలా వ్రాసెను.

> "మిమ్మును హేతువు అడుగు ప్రతీవానికిని సమాధానములో చెప్పుటకు ఎల్లపుడు సిద్ధముగా ఉండును". (1 పేతురు 3:15)

ఎవరైనా దేవుని అనుభవము గల ప్రేమను ఇతరులతో పంచుకొనవలెను. నీవు చివరులతో యేసును గూర్చి తెలుపునపుడు, మీరు చాలా సులభముగా తెలుపవలెను. యేసును గూర్చి, ఆయన ప్రేమ, మరియు దేవుడు నీకేమిచేసి యున్నాడో దానిని ఇతరులకు సత్యములను తెలుపుము.

## సాక్ష్యమిచ్చుటకు మాదిరి :

యేసు సాక్ష్యమిచ్చుటను గూర్చి చక్కని మాదిరిని యెహాను 4:7-26లో ఇచ్చియున్నాడు. సాక్ష్యమిచ్చులో సంభాషణ, బైబిలు భాగమును వ్రాసియున్నాడు. ఇక్కడ ఒక స్త్రీతో మాట్లాడుచున్నాడు. అక్కడ ఆత్మీయ సంగతులను గూర్చి సంభాషించుచున్నాడు. ఆమె పాపమున కనుగొనబడున్నట్లు చేసి యున్నాడు. ఆయన క్రీస్తునని మరియు ఆయనను గుర్తించున్నట్లుగా చేయగలిగినాడు. కాబట్టి ఆ విధముగా మనకు మనమే మాదిరిగా చూపించుకొనక, యేసువైపు చూపుతూ సాక్ష్యమిచ్చుట యందు కృత నిశ్చయము కలిగియుండవలెను.

## ప్రార్థన :

మరియొక విషయము మనము చేయవలసినది ఏమనగా కుటుంబములను, స్నేహితులను గూర్చి, ప్రార్థించుచూ, దేవుడు తన్ను తాను బయలు పర్చుకొనెనని, యేసు రక్షకుడు ప్రభువనని తెలియజెప్పుట బహుశ్రేయస్కరమైన పద్ధతి. నీ స్నేహితులు, నీ బంధువుల పేర్లు చెప్పుచూ ప్రార్థించుట అనువైన చక్కని మాదిరి. ఆపై దేవుడు ఏమి చేయబోవు చున్నాడో, చూడగలము.

## అనుభూతి కలుగియుండవలెను.

యేసును గూర్చి సమయము, స్థలము మరియు మార్గము సాక్ష్యమిచ్చుటకు ఉన్నవి. ఆ తరుణము వచ్చుటకు దేవునిని అడుగవలెను. ఏదో నిన్ను నీవు మాట్లాడుకుంటే,

తగ్గించుకొని ఉంటే అదిపనికాదు. సాక్ష్యమిచ్చుటలో ముఖ్యమైన శక్తివంతమైన కార్యము ఏమిటంటే, నీ జీవితములో స్థిరమైన మార్పు, తన్నుతాను మాట్లాడున్నట్లు చేయుట. అపుడు నీతో సంబంధము కలిగిన జనుల నీ దగ్గరకు వచ్చి, మార్పు ఏమిటిని అడుగుదురు. వివరణ ఇచ్చుటకు సిద్ధపడియుండును.

## నీవు బహుష వెక్కిరింపబడవచ్చును, అయితే ఏమిటి?

నీవు ఇచ్చుచున్న సాక్ష్యమును బట్టి, బహుష ప్రజలు నవ్వుదురు, వెక్కిరింతురు, అయినా ఏమిటట ! యేసుకంటే మగవారు చాలా భయంకరులు యేసు దానిని గూర్చి ఏదో చేసియుండాలి. ఆయన ఏమి చేయక, చనిపోవుటకు శ్రమలుపడుటకు వచ్చెను. ఎవ్వరికీ లేక మహాగొప్ప ఆస్థి మనకు ఉన్నది, అదే దేవునితో స్నేహత్వము. ఇతరులను ఇష్టప్రకారము నడిచే కంటే, దేవుని ప్రసన్నతలోను ఆశీర్వాదములతోను పొందుట బహుశ్రేయస్కరము, అది నిరంతరము ఉండును.

యేసు చెప్పెను,

"ఒకడు నన్ను సేవించిన యెడల నన్ను వెంబడింపవలెను. నేను ఎక్కడ ఉందునో అక్కడ నా సేవకుడును ఉండును; ఒకడనన్ను సేవించిన యెడల నా తండ్రి అతని ఘనపరతును". (యోహాను 12:26)

## ప్రశ్నలు మరియు అంశములు

1. ప్రజలు వారి రక్షణార్ధము ప్రభువైన యేసును నమ్మి ఆయనను పిలిచిన యెడల ఏమైన అవుసరము ఉన్నదా? (రోమా 10:13–15)
2. క్రీస్తును ప్రజలు యొద్దకు నడిపించుటలో ఎట్టి బాధ్యత మనమీద ఉన్నది? (2 కొరింథీ 5:18–21)
3. క్రీస్తు కొరకు సాక్ష్యమిచ్చుటలో మనము దేని కొరకు ప్రార్థించవలెను? (అపో 1:8; అపో 4:29–31, కొలస్సీ 4:3).
4. మనము ధైర్యముగా ఎల్లప్పుడు ఎందుకు సాక్ష్యమివ్వవలెను? (రోమా 1:16)

5. మన జీవితము ద్వారా ఇతరులకు యేసును చూపించగలమా? (మత్తయి 5:13-16)

6. పరలోకమందున్న మన తండ్రియెదుట ఎపుడు యేసు మనలను గ్రహించును? (మత్తయి10:32)

7. నీ సాక్ష్యమును ఒక్క పేజీ కంటే ఎక్కువ మించకుండా వ్రాయుము?

8. ఈక్రిందనున్న అంశములను నీవు ఏవిధముగా జవాబిత్తువు?

ఎ) ఇతరులకు సహాయము చేయుట మంచిని కొనసాగించుటక కాకుండా ఇంకా ఏమి దేవుడు నా వద్ద నుండి కోరుకొనుచునాన్నడు? (ఎఫెసీ 2:8,9; తీతును 3:5)

బి) అన్ని మతములు ఒకేచోటనకు నడిపించుచున్నవా? (యోహాను 4:6)

సి) నేను ఎపుడూ పెద్దతప్పు ఏమి చేయలేదు? (యోహాను 3:3; రోమా 3:23).

డి) నేను జీవితము కొంతకాలమైన తరువాత యేసును వెంబడించెదను? (2 కొరింథీ 6:2, యాకోబు 4:14)

## ప్రార్ధన :

సర్వశక్తిమంతుడైన దేవా, యేసునందు నీవు చేసిన ప్రతి ఘన కార్యమును బట్టి మీకు వందనములు.నీవు నీ యొక్క నిరీక్షణ ప్రేమ అంతటిని ఇచ్చి యేసునందు నన్ను నీ బిడ్డగా చేసుకొంటిని, అందులకై నీకు స్తుతించుచున్నాను. నేను ఉండవలసిన విధానము ఉండి, సాక్ష్యమిచ్చుటకు నన్ను తయారుచేయుము. నీ గూర్చి నేను మాట్లాడువలెనో వాటిని నాకు బోధించుము, అట్లు ప్రార్థించుటకు నాకు సహాయము చేయుము. నేను నిన్ను నమ్మినట్లు ఇతర ప్రజలు కూడా నమ్మినట్లు చేయుము. నేను నా బ్రతుకులో నిన్ను సంతోష పర్చునట్లు చేసిన యెడల, నన్ను ఇతరులు చూచులాగున తయారు చేయుము. ప్రభువైన యేసు, నీవు ఈ పనిని ఆరంభించితివి, నీవు నన్ను వెళ్ళమని చెప్పియున్నావు, నీవు పూర్తి చేయుము. సర్వలోకమునకు వెళ్ళి, నీ కొరకు శిష్యులుగా చేయున్నట్లు నాకు సహాయము చేయుము. ఈ కార్యభారములు కలిగియుండుటకు నన్ను నేను నీకు సమర్పించుకొనుచున్నాను. నేను ఇక్కడ ఉన్నాను. నన్ను పంపుము. ఈ సంగతులు యేసునామమున, ఆయన నామ మహిమార్థమై అడుగుచున్నాను. ఆమేన్.